నేడు పవర్ కట్

జగిత్యాల రూరల్, ఫిబ్రవరి 2: కల్లెడ సబ్ స్టేషన్‌లో మెయింటెనెన్స్ మరమ్మతుల నేపథ్యంలో శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2:30 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ ఏఏఈ సురేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. కల్లెడ సబ్ స్టేషన్ పరిధిలోని అనంతారం, గుట్రాజ్‌పల్లి, తక్కళ్లపల్లి, సంగంపల్లి, సోమన్‌పల్లి, హబ్సీపూర్, కల్లెడ గ్రామాల్లో విద్యుత్ వినియోగదారులు, రైతులు సహకరించాలని కోరారు.

జిల్లాస్థాయి టాలెంట్ పరీక్ష

జగిత్యాల, ఫిబ్రవరి 2: జిల్లా కేంద్రంలోని నలంద డిగ్రీ కళాశాలలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించే చెకుముకి సైన్స్ సంబురాల్లో భాగంగా జిల్లా స్థాయి టాలెంట్ పరీక్షను శనివారం నిర్వహిస్తున్నట్లు జిల్లా కో ఆర్డినేటర్ తులసి ఆగమయ్య తెలిపారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్ష ఉంటుందని, విద్యార్థులు గమనించాలని సూచించారు.

పీఆర్టీయూటీఎస్ మండలాధ్యక్షుడిగా అశోక్

జే అశోక్

ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 2: మండల పీఆర్టీయూటీఎస్ మండలాధ్యక్షుడిగా జంగిలి అశోక్‌ను శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇక్కడ జిల్లా అధ్యక్షుడు యాల్ల అమర్‌నాథ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఆనందరావు, మాజీ అధ్యక్షుడు మద్దిరాల గణేశ్, వెంకటేశ్వర్‌రావు, మధు, కొదండపాణి, రాజేందర్, శ్రీనివాస్, నవీన్, చిన్నయ్య, జనార్దన్, రమాకాంత్, శ్రీధర్, జగన్‌మోహన్, రాజేందర్, సందీప్, రమేశ్, లింగయ్య ఉన్నారు.

నియామకం

మారుతీనగర్, ఫిబ్రవరి 2: ఎన్‌వైకేఎస్ ఉమ్మడి కరీంనగర్ అడ్వర్టజరీ బోర్డు మెంబర్‌గా మెట్‌పల్లి పట్టణానికి చెందిన ఆర్మూర్ రంజిత్‌ను నియమిస్తూ మినిస్ట్రీ ఆఫ్ స్పోర్ట్స్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. తన నియమకానికి కృషి చేసిన నాయకులు, ప్రజాప్రతినిధులకు రంజిత్ కృతజ్ఞతలు తెలిపారు.

బీజేపీ కార్యకర్తల సమావేశం

మల్లాపూర్, ఫిబ్రవరి 2: మండల కేంద్రంలోని స్థానిక శ్రీ లక్ష్మీవేంకటేశ్వరస్వామి కల్యాణ మండపంలో శుక్రవారం బీజేపీ మండల స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని మండల ఇన్‌చార్జి రఘు కోరారు. ఇక్కడ అసెంబ్లీ కన్వీనర్ సుఖేందర్‌గౌడ్, మండలాధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్‌రెడ్డి, బీజేవైఎం మండలాధ్యక్షుడు పందిరి నాగరాజు, పట్టణాధ్యక్షుడు లవంగ శివ, కార్యకర్తలు ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME

★I, PINGILI MAMATHA, W/o. Guduru Veera Ramakrishna Rao, R/o. 1-17, Gadi Mahel, Manakondur, Karimnagar, TS. Changed My Name as GUDURU MAMATHA, W/o. Guduru Veera Ramakrishna Rao.
NT-311518

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

Cell: 91827 77571
91827 77194

క్రీడాకారులను అభినందిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

క్రీడలతో శారీరక ధారుఢ్యం

- జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్
- ప్రతిభ చూపిన క్రీడాకారులకు అభినందన

జగిత్యాల, ఫిబ్రవరి 2: క్రీడలతో శారీరక ధారుఢ్యం లభిస్తుందని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. జిల్లా కేంద్రానికి చెందిన అద్వైత్, అభినవ్ సాయి, ప్రీతం స్పీడ్ స్కేటింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నిర్వహించిన జాతీయస్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభ చూపి గోల్డ్, బ్రాంజ్ మెడల్ సాధించారు. ఈ మేరకు క్రీడాకారులు ఎమ్మెల్యేను తన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలువగా సత్కరించి అభినందించారు. అనంతరం మాట్లాడుతూ, నేటి సాంకేతిక, సోషల్ మీడియాతో పిల్లల్లో క్రీడాస్ఫూర్తి తగ్గిందన్నారు. క్రీడాకారుల కోసం అన్ని మౌలిక సదుపాయాల కల్పనకు తన వంతు కృషి చేస్తానని, స్కేటింగ్ కోసం ట్రాక్ ఏర్పాటుకు నిధులు మంజూరు చేస్తామన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన నాయకులు

సారంగాపూర్, ఫిబ్రవరి 2: రేచపల్లి గ్రామంలోని రెడ్డి సంక్షేమ సంఘ నాయకులు శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌ను జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో కలిశారు. గ్రామంలోని రెడ్డి సంక్షేమ సంఘ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యేను కోరారు. ఎమ్మెల్యే వారికి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జడ్పీటీసీ మేడిపెల్లి మనోహర్ రెడ్డి, రెడ్డి సంఘ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, ఎడమల లక్ష్మారెడ్డి, సంఘ నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అదుర్స్.. ఫేర్‌వెల్ డే వేడుకలు

సారంగాపూర్, ఫిబ్రవరి 2: బీర్‌పూర్ మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం ఫేర్‌వెల్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో జిల్లా నోడల్ అధికారి నారాయణ, ఎంపీపీ మసర్తి రమేశ్, ప్రిన్సిపాల్ రామకృష్ణ, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఫేర్‌వెల్ డే వేడుకల్లో నృత్యం చేస్తున్న విద్యార్థినులు

ఎమ్మెల్యే సత్యం పరామర్శ

మల్యాల, ఫిబ్రవరి 2: మ్యాడంపల్లి గ్రామానికి చెందిన జానుప అక్షత అనే విద్యార్థిని ఆత్మహత్య చేసుకోగా బాధిత కుటుంబాన్ని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం శుక్రవారం పరామర్శించారు. లంబాడిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ గంగుల హన్మవ్వ మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట కాంగ్రెస్ మండలాధ్యక్షుడు దొంగ ఆనందరెడ్డి, నాయకులు ముత్యాల నర్సింహారెడ్డి, కట్కూరి తిరుపతి, ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

కమిటీ వేయాలని వినతి

జగిత్యాల టౌన్, ఫిబ్రవరి 2: జిల్లాలో అసైన్డ్ ల్యాండ్ చట్టం దుర్వినియోగం జరిగిందని, దీనిపై కమిటీ వేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి వెన్న సురేశ్ కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషాకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వెన్న సురేశ్ మాట్లాడుతూ, జిల్లాలో అసైన్డ్‌ల్యాండ్ చట్టం సెక్షన్-2, సెక్షన్-3 దుర్వినియోగం జరిగిందని సెక్షన్-2లో పేర్కొన్నట్లు, భూ పరిమితిని ఒక వ్యక్తికి మాగాణి రెండున్నర ఎకరాలు, మెట్ట ఐదు ఎకరాల కంటే ఎక్కువ ఉన్న వ్యక్తులకు అసైన్ చేయరాదని చట్టంలో ఉంటే పరిమితి కంటే ఎక్కువ ఉన్న వారికి కూడా ప్రభుత్వ భూమిని అసైన్డ్ చేశారన్నారు. అలాగే ఆ అసైన్డ్ చేసిన భూమిని సెక్షన్-3కి విరుద్ధంగా భూ బదలాయింపు అనగా రిజిస్ట్రేషన్లు జిల్లా వ్యాప్తంగా జరిగాయని, దీనిపై కమిటీ వేసి నిజ నిర్ధారణ చేయించాలని కలెక్టర్‌ను కోరారు.

ఈజీఎస్ వార్షికోత్సవం

కథలాపూర్, ఫిబ్రవరి 2: ఊట్‌పల్లి, సిరికొండ, కథలాపూర్, భూషణరావుపేట గ్రామాల్లో ఉపాధిహామీ పథకం 18వ వార్షికోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కూలీలు, అధికారులు, నాయకులు కలిసి కేక్‌లు కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఇక్కడ ఎంపీడీవో జనార్దన్, నాయకులు కంటె సత్యనారాయణ, కొండ ఆంజనేయులు, సులోచన, సత్యనారాయణ, బీ సత్తన్న, ఇస్మాయిల్ తదితరులున్నారు.

సన్మానం

మారుతీనగర్, ఫిబ్రవరి 2: ఇటీవల విడుదలైన నర్సింగ్ ఫలితాల్లో రాష్ట్రంలో ఆరో ర్యాంకు సాధించిన జెట్టి లాస్యను శుక్రవారం మెట్‌పల్లి దుబ్బవాడలో కౌన్సిలర్ ఒజ్జెల బుచ్చిరెడ్డి సన్మానించారు. ఇక్కడ బీఆర్ఎస్ నియోజకవర్గ నేత ఒజ్జెల శ్రీనివాస్, నాయకులు పుప్పాల రాజన్న, గంగారెడ్డి, ఆకుల నర్సయ్య, జీ రాజు, టీ మధుతోపాటు తదితరులున్నారు.

విద్య, వైద్యరంగాలకు పెద్దపీట

- వైద్య కళాశాలల్లో నాణ్యతా ప్రమాణాలు మెరుగుపరుస్తాం ■ రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనరసింహ ■ ధర్మపురి నర్సన్న సన్నిధిలో ప్రత్యేక పూజలు

మంత్రిని సన్మానిస్తున్న పండితులు

ధర్మపురి, ఫిబ్రవరి 2 : విద్య, వైద్య రంగాలకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని, ప్రభుత్వ వైద్య కళాశాలల్లో నాణ్యతా ప్రమాణాలు మెరుగుపరుస్తామని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనరసింహ స్పష్టం చేశారు. శుక్రవారం ఆయన పట్టణంలోని బ్రాహ్మణసంఘ భవనంలో ప్రభుత్వ విప్ లక్ష్మణ్‌కుమార్‌తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్య, వైద్య రంగాల అభివృద్ధిపై సీఎంతో చర్చిస్తున్నామని చెప్పారు. దీనికి సీఎస్ఆర్ నిధులను సమకూర్చుకుంటామన్నారు. ధర్మపురిలోని 30 పడకల దవాఖానను 100 పడకల దవాఖానగా అప్‌గ్రేడ్ చేసి, మార్చురీ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. వైద్య కళాశాలల్లో సిబ్బంది రిక్రూట్‌మెంట్ చేపడతామని, కళాశాలల్లో ఎక్విప్‌మెంట్, స్ట్రక్చర్ ఏర్పాటు చేస్తామన్నారు. అలాగే ఎస్సీ వర్గీకరణకు కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వం సానుకూలంగా ఉందని స్పష్టం చేశారు.

ధర్మపురి లక్ష్మీనర్సింహస్వామివారి సన్నిధిలో శుక్రవారం రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనరసింహ పూజలు నిర్వహించారు. కుటుంబసమేతంగా ఆలయానికి చేరుకున్న మంత్రికి దేవస్థానం పక్షాన పూర్ణకుంభస్వాగతం పలికారు. ప్రధాన దేవాలయంతో పాటు అనుబంధ ఆలయాల్లో పండితులు మంత్రోచ్చారణలతో ప్రత్యేక పూజలు నిర్వహించి ఘనంగా ఆశీర్వదించారు. అనంతరం ఈవో శ్రీనివాస్ ఆశీర్వచన మండపంలో స్వామివారి చిత్రపటం, శేషవస్త్రం, ప్రసాదాలను అందజేసి ఘనంగా సన్మానించారు. మంత్రి వెంట ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, నాయకులు ఉన్నారు..

కొండగట్టు ఘాట్‌రోడ్డుపై భారీ వాహనాలు

కొండగట్టు ఘాట్ రోడ్‌లో అధిక లోడ్‌తో వెళ్తున్న భారీ వాహనం

- నిషేధిత మార్గంలో ప్రయాణం
- సర్కారు ఆదేశాలు బేఖాతరు
- చోద్యం చూస్తున్న అధికారులు

మల్యాల, ఫిబ్రవరి 2: కొండగట్టు ఘాట్‌రోడ్డుపై నిబంధనలకు విరుద్ధంగా భారీ వాహనాలు ప్రయాణిస్తున్నాయి. సర్కారు ఆదేశాలను బేఖాతరు చేస్తూ వారం రోజులుగా టిప్పర్లు అధికలోడ్‌తో నిషేధిత మార్గంలో వెళ్తున్నాయి. అయినా అధికారులు చోద్యం చూస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొండగట్టు ఘాట్‌రోడ్డులో ఆర్టీసీ బస్సు ప్రమాదం జరిగిన తర్వాత రోడ్‌సేఫ్టీ అధికారులు రాకపోకలను నిలిపివేశారు. అయితే చిరువ్యాపారులు సామగ్రి తెచ్చుకొనేందుకు ఇబ్బందులు పడుతున్నారని స్థానిక ప్రజాప్రతినిధుల విజ్ఞప్తి మేరకు కొంతకాలం కిందట కేవలం గంటకు 20 కిలోమీటర్ల వేగంతో లైట్‌మోటార్ వెహికిల్స్‌కు అనుమతించారు. కానీ వారం రోజులుగా కొండగట్టు నడిగుట్టకు టిప్పర్లలో అధికలోడ్‌తో మొరంను తరలిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

ఆదర్శం.. సర్వాయి పాపన్న

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణలో ప్రభుత్వ విప్ అడ్లూరి

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న అడ్లూరి లక్ష్మణ్ కుమార్

ధర్మపురి, ఫిబ్రవరి 2: నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడి బడుగుల జీవితాల్లో చైతన్యం రగిలించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం నేటి యువతకు ఆదర్శమని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ కీర్తించారు. పట్టణంలోని చింతామణి చెరువు కట్టపై ఏర్పాటు చేసిన సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని శుక్రవారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గీత కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రశేఖర్‌గౌడ్, డీసీఎమ్మెస్ చైర్మన్ డాక్టర్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తెమ్మ, జడ్పీటీసీలు బత్తిని అరుణ, బాధినేని రాజేదర్, ఏఎంసీ చైర్మన్ అయ్యోరి రాజేశ్‌కుమార్ తదితరులున్నారు.

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ యాస్మిన్ బాషా

సంక్షేమంలో అధికారుల పాత్ర కీలకం

క్యాలెండర్ ఆవిష్కరణలో కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా

జగిత్యాల టౌన్, ఫిబ్రవరి 2: ప్రభుత్వ సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల్లో గెజిటెడ్ అధికారుల పాత్ర కీలకమని కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. శుక్రవారం తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం (టీజీవో) క్యాలెండర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గెజిటెడ్ అధికారులు మరింత అంకితభావంతో పనిచేసి ప్రభుత్వ ఫలాలు అర్హులకు అందే విధంగా చూడాలన్నారు. కార్యక్రమంలో టీజీవో జిల్లా అధ్యక్షుడు గంగుల సంతోష్‌కుమార్, ప్రధాన కార్యదర్శి మామిడి రమేశ్, సహ అధ్యక్షుడు రవిబాబు, టీజీవో బాధ్యులు డాక్టర్ రాజేందర్ రెడ్డి, విజేందర్, లావణ్య, డాక్టర్ ప్రవీణ్‌చంద్ర, ఆర్డీవో వంశీకృష్ణ, కలెక్టర్ ఏవో హన్మంతరావు, కిరణ్, వెంకటరమణ, రాజమనోహర్, డాక్టర్ అంజిత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేకాధికారుల బాధ్యతల స్వీకరణ

పలుచోట్ల అధికారులకు సన్మానం

మేడిపల్లి/మల్లాపూర్/కోరుట్ల రూరల్/మెట్‌పల్లి రూరల్/సారంగాపూర్/రాయికల్/ మల్యాల/కొడిమ్యాల, ఫిబ్రవరి 2: భీమారం, మల్లాపూర్, కోరుట్ల, మెట్‌పల్లి, సారంగాపూర్, రాయికల్, మల్యాల, కొడిమ్యాల మండలాల్లోని అన్ని గ్రామాల్లో కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం ప్రత్యేకాధికారులు బాధ్యతలు స్వీకరించారు. ఈ క్రమంలో భీమారం మండలతోపాటు ఒడ్యాడు, రాగోజిపేట గ్రామాల్లో సీహెచ్‌వో దేవన్న, వెంకట్రావుపేటలో తహసీల్దార్ రవికిరణ్ ప్రత్యేకాధికారులుగా శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారిని గ్రామస్తులు సన్మానించారు. ఇక్కడ మాజీ సర్పంచులు బుడుత జయశ్రీ, శ్రీనివాస్, బాలుసాని లహరిక, మారుతీగౌడ్, కాటిపెల్లి జగన్‌రెడ్డి, సుదవేని భూమేశ్‌గౌడ్, జీపీ కార్యదర్శులు ఉన్నారు.

* మల్లాపూర్ మేజర్ జీపీ, వేంపల్లికి తహసీల్దార్ వీర్‌సింగ్, చిట్టాపూర్, కుస్తాపూర్‌కు ఎంపీవో జగదీశ్, మొగిలిపేట, కొత్తదాంరాజ్‌పల్లికి ఎంపీడీవో రాజశ్రీనివాస్, ముత్యంపేట, రత్నాపూర్‌కు పశు వైద్యాధికారి అశోక్, రాఘవపేట, గొర్రెపల్లికి పీఆర్ ఏఈ నిరంజన్‌రెడ్డి, సాతారం, వాల్గొండకు పశు వైద్యాధికారి ఇందిర, సిరిపూర్, ఓబులాపూర్‌కు ఇరిగేషన్‌శాఖ ఏఈ రాకేశ్, రేగుంట, నడికుడకు పశు వైద్యాధికారి గంగప్రసాద్, గుండంపల్లి, హుస్సేన్‌నగర్‌కు సీహెచ్‌వో రామ్మోహన్, వెంకట్రావుపేట, వాల్గొండతండాకు ఏవో లావణ్య, పాతదాంరాజ్‌పల్లి, సంగెం-శ్రీరాంపూర్‌కు నాయబ్ తహసీల్దార్ శ్రావణి నియమించడంతో శుక్రవారం వారు గ్రామపంచాయతీ కార్యాలయాల్లో పదవీ బాధ్యతలు స్వీకరించారు.

* కోరుట్ల మండలం అయిలాపూర్, ధర్మారం గ్రామాలకు ప్రత్యేకాధికారిగా నీరజ, పైడిమడుగుకు శ్రీనివాస్, మోహన్‌రావుపేట, చిన్నమెట్‌పల్లి కిషన్, యూసుఫ్‌నగర్‌కు నరేశం, మాదాపూర్, తిమ్మాయిపల్లికి ధీరజ్, జోగన్‌పల్లి, వెంకటాపూర్‌కు నాగమణి, సంగెం, నాగులపేటకు జగదీశ్వర్, గుంలాపూర్‌కు శ్రీనివాస్, కల్లూరు, సర్వరాజ్‌పూర్‌కు ఆదిత్య ప్రకాశ్ బాధ్యతలు స్వీకరించగా గ్రామ స్థాయి అధికారులు స్వాగతం పలికారు.

* మెట్‌పల్లి మండలం వెల్లుల్ల, కోనరావుపేట గ్రామాలకు ఎంపీడీవో భీమేశ్ రెడ్డి, బండలింగాపూర్, చింతలపేటకు తహసీల్దార్ శేఖర్, వేంపేటకు మహిళా శిశు సంక్షేమ శాఖ జిల్లా అధికారి భాస్కర్, జగ్గసాగర్, రామలచ్చక్కపేటకు ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రాజు, ఆత్మకూర్, విట్టంపేటకు పశు వైద్యాధికారి సంకీత్, మేడిపల్లి, చెర్లకొండాపూర్‌కు ఏవో షాహిద్‌అలీ, చౌలమద్దికి మండల పశు వైద్యాధికారి మనీషా, మెట్లచిట్టాపూర్, రంగారావుపేటకు ఇరిగేషన్ ఏఈ శ్రీధర్, ఆత్మనగర్, రామారావుపల్లెకి డీటీ రాజ్‌మహ్మద్, రాజేశ్వర్‌రావుపేటకు ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రాజేందర్, కొండ్రికర్లకు ఆర్ అండ్ బీ ఏఈ వేణు, పెద్దాపూర్, ఏఎస్సార్ తండాలకు ఎంపీవో మహేశ్వర్, సత్తక్కపల్లి, కేసీఆర్‌తండా, పాటిమీది తండాకు పీఆర్ ఏఈ అన్వర్ బాధ్యతలు చేపట్టారు.

* సారంగాపూర్ మండలంలోని రేచపల్లి జీపీ కార్యాలయంలో ఎంపీడీవో రాజేందర్ ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించారు. సారంగాపూర్ మండలంలోని 18 గ్రామాల్లో, బీర్‌పూర్ మండలంలోని 15 గ్రామాల్లోని పంచాయతీల్లో ఆయా శాఖల అధికారులు బాధ్యతలు స్వీకరించారు. కార్యక్రమాల్లో తహసీల్దార్లు రమేశ్, నరేశ్, ఎంపీవోలు శశికుమార్, రామకృష్ణరాజు, అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

* రాయికల్ మండలంలోని 32 గ్రామాల్లో ప్రత్యేక అధికారులు బాధ్యతలు స్వీకరించారు.

* మల్యాల మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలో ప్రత్యేకాధికారిగా డీఏవో సురేశ్ కుమార్, రామన్నపేట ప్రత్యేకాధికారిగా తహసీల్దార్ మునీందర్, ముత్యంపేటలో ఎంపీడీవో వెంకటేశం బాధ్యతలు స్వీకరించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

* కొడిమ్యాల, శ్రీరాములపల్లి, గ్రామాలకు తహసీల్దార్ రవికాంత్, పూడూర్, కోనాపూర్, చింతల్లపల్లి గ్రామాలకు ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మణిదీప్. నాచుపల్లి, కొండాపూర్, నర్సింహులపల్లి, గ్రామాలకు ఎంపీవో ప్రవీణ్, చెప్యాల, రామ్‌సాగర్, నాయబ్ తహసీల్దార్ కృష్ణ, నమిలకొండ, అప్పారావుపేట, గ్రామాలకు ఎంపీడీవో పద్మజారాణి, తిప్పాయిపల్లి, హిమ్మత్‌రావుపేట, శనివారంపేట గ్రామాలకు ఆర్‌డబ్ల్యూస్ ఏఈ (మిషన్ భగీరథ) హరిప్రసాద్, తిర్మలాపూర్, దమ్మయ్యపేట గ్రామాలకు పశువైద్యాధికారి శ్రీకాంత్, రామకిష్టాపూర్, సూరంపేట, తుర్కాశీనగర్ గ్రామాలకు పంచాయతీ రాజ్ ఏఈ చంద్రశేఖర్, నల్లగొండ, గౌరాపూర్ గ్రామాలకు పశువైద్యాధికారి పల్లె ప్రసాద్, దమ్మయ్యపేట, గంగారాంతండా గ్రామాలకు వ్యవసాధికారి జ్యోతి బాధ్యతలు స్వీకరించారు.

మాజీ పాలకవర్గాలకు సన్మానం

మేడిపలి/కథలాపూర్, ఫిబ్రవరి 2: గ్రామ పంచాయతీ పాలకవర్గాల పదవీకాలం ముగియడంతో శుక్రవారం భీమారం మండల కేంద్రంతోపాటు దేశాయిపేట, వెంకట్రావుపేట, మన్నెగూడెం గ్రామాల్లో పాలకవర్గ సభ్యులను గ్రామస్తులు సన్మానించారు. కథలాపూర్ మండలం భూషణరావుపేట పాలకవర్గాన్ని మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి సన్మానించారు.

మాజీ సర్పంచ్ దంపతులను సన్మానిస్తున్న లోక బాపురెడ్డి

మాజీ సర్పంచ్ నాంచారి స్వప్న, రాజేందర్‌ను సన్మానిస్తున్న గ్రామస్తులు

174 మంది ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు

జగిత్యాల టౌన్, ఫిబ్రవరి 2: జిల్లాలో ప్రతి నెలా నిర్వహిస్తున్న స్కూల్ కాంప్లెక్స్ ట్రైనింగ్ క్లాసులకు గైర్హాజరైన 174 మంది స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులు, హెచ్‌ఎంలు, ప్రిన్సిపాల్స్, పీజీహెచ్‌ఎం, స్పెషల్ ఆఫీసర్లకు షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు జిల్లా విద్యాధికారి జగన్మోహన్‌రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జనవరి 5 నుంచి 8వ తేదీల్లో నిర్వహించిన ట్రైనింగ్ క్లాసులకు ముందు రోజు సెలవుకు అనుమతి తీసుకోకుండా అదే రోజు 174 మంది సెలవులో ఉన్నట్లు పేర్కొన్నారు. సంబంధిత స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులు, హెచ్‌ఎంలు, ప్రిన్సిపాల్స్, పీజీహెచ్‌ఎం, స్పెషల్ ఆఫీసర్లు సెలవుకు గల కారణాలను ఐదు రోజుల్లోపు వివరణ తెలుపాలని సూచించినట్లు జిల్లా విద్యాధికారి పేర్కొన్నారు.

జగిత్యాలలో ఇసుక స్టాక్ పాయింట్

- ఏర్పాటుకు ఆదేశాలు జారీ చేసిన కలెక్టర్

జగిత్యాల, జనవరి 2: జిల్లా కేంద్రంలో ఇసుక స్టాక్ పాయింట్ ఏర్పాటు చేస్తూ కలెక్టర్ యాస్మిన్ బాషా శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. రాజరాజేశ్వర దేవాలయ పరిసరాల్లో అందుబాటులో ఉన్న ఐదు ఎకరాల స్థలంలో స్టాక్ పాయింట్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జగిత్యాలలో ఇసుక స్టాక్ పాయింట్ ఏర్పాటు చేయాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి గతంలో కలెక్టర్‌కు వినతిపత్రాన్ని అందించారు. ఈ మేరకు కలెక్టర్ నిర్ణయం తీసుకున్నారు.

నలంద విద్యార్థికి త్రిపుర గవర్నర్ అభినందన

జగిత్యాల, ఫిబ్రవరి 2: నలంద డిగ్రీ కళాశాలలో బీకామ్ మూడో సంవత్సరం చదువుతున్న రాయికల్ పట్టణానికి చెందిన నల్లూరి వరుణ్ కుమార్ 12 రోజుల పాటు అయోధ్యకు సైకిల్ యాత్ర చేసి బాలరాముడిని దర్శించుకున్నాడు. ఈ సందర్భంగా వరుణ్‌కు త్రిపుర గవర్నర్ నల్ల ఇంద్రాసేనా రెడ్డి అభినందనలు తెలిపారు. విద్యార్థులు హిందూ ధర్మం కోసం సాహసయాత్రలో పాల్గొని ధర్మ పరిరక్షణలో భాగం కావడం అభినందనీయం అన్నారు. వరుణ్‌కు ప్రోత్సాహం అందించిన కళాశాల కరస్పాండంట్ శ్రీపాద నరేశ్, విద్యార్థి తల్లిదండ్రులను అభినందించారు.

బాధిత కుటుంబాలకు సుంకె పరామర్శ

కొడిమ్యాల, ఫిబ్రవరి 2: రామకిష్టాపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గుంటి లక్ష్మీదేవి భర్త భూమయ్య, మండల కేంద్రానికి చెందిన చిర్ర చంద్రయ్య ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాలను చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ శుక్రవారం పరామర్శించారు. కార్యక్రమంలో కొడిమ్యాల సింగిల్ విండో చైర్మన్ మేన్నేని రాజనర్సింగరావు, వైస్ ఎంపీపీ ప్రసాద్, హిమ్మత్‌రావుపేట మాజీ సర్పంచ్ పునుగోటి కృష్ణారావు, నాయకులు నేరెళ్ల మహేశ్, కొత్తూరి స్వామి, తదితరులున్నారు.

అభివృద్ధి పనులకు రూ.కోటి మంజూరు

మేడిపల్లి, ఫిబ్రవరి 2: మేడిపల్లి, భీమారం మండల కేంద్రాలతోపాటు ఆయా గ్రామాల్లో అభివృద్ధి పనులకు కోటి రూపాయల జడ్పీ నిధులు మంజూరైనట్లు జడ్పీ వైస్ చైర్మన్ వొద్దినేని హరిచరణ్‌రావు పేర్కొన్నారు. మహిళా సంఘ భవన నిర్మాణాలు, ఆలయాలు, కుల సంఘాల వద్ద హైమాస్ట్ లైట్లు, బోర్‌వెల్ పంపు సెట్ల కోసం నిధులు మంజూరైనట్లు ఆయన చెప్పారు. ఇక్కడ మాజీ సర్పంచులు ద్యావనపెల్లి అభిలాశ్, ఈర్నాల సంపత్‌కుమార్, ఆదె లక్ష్మీరాజం, నాయకులు వెల్మ నవీన్‌రెడ్డి, రాజనీశ్, ఎండీ గాజీ పాషా, కట్కం భూమేశ్వర్ ఉన్నారు.

రెండోరోజూ ప్రశాంతంగా ఇంటర్ ప్రాక్టికల్స్

జగిత్యాల టౌన్, ఫిబ్రవరి 2: ఇంటర్ ద్వితీయ సంవత్సర విద్యార్థులకు రెండో రోజు ప్రాక్టికల్స్ ప్రశాంతంగా నిర్వహించినట్లు కన్వీనర్ బీ నారాయణ తెలిపారు. 92 శాతం మంది పరీక్షలకు విద్యార్థులు హాజరైనట్లు పేర్కొన్నారు. ఉదయం జరిగిన జనరల్ విభాగంలో 775 మంది విద్యార్థులకు 761 మంది విద్యార్థులు హాజరు కాగా, 14 మంది గైర్హాజరైనట్లు తెలిపారు. ఒకేషనల్ విభాగంలో 724 మంది విద్యార్థులకు 606 మంది హాజరు కాగా, 118 మంది గైర్హాజరైనట్లు తెలిపారు. మధ్యాహ్నం జరిగిన పరీక్షలో జనరల్ విభాగంలో 342 మంది విద్యార్థులకు 333 మంది హాజరు కాగా 9 మంది గైర్హాజరు కాగా, ఒకేషనల్ విభాగంలో 814 మంది విద్యార్థులకు 730 మంది హాజరు కాగా 84 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు కన్వీనర్ బీ నారాయణ పేర్కొన్నారు.

స్కాలర్ షిప్‌నకు దరఖాస్తుల గడువు పెంపు

జగిత్యాల రూరల్, ఫిబ్రవరి 2: జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల విద్యార్థులు పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్ కోసం దరఖాస్తు చేసుకోవ మార్చి 31 వరకు గడువును పొడిగించినట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి రాజ్‌కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

5న ఇసుక బహిరంగ వేలం

మెట్‌పల్లి రూరల్, ఫిబ్రవరి 2: మెట్‌పల్లి మండలం రామలచ్చక్కపేట శివారులో అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుక డంపులకు ఈ నెల 5న వేలం వేయనున్నట్లు తహసీల్దార్ శేఖర్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 282 ట్రాక్టర్ ట్రిప్పుల ఇసుకకు సోమవారం ఉదయం 11గంటలకు వేలం వేస్తామని, ఆసక్తి ఉన్నవారు రామలచ్చక్కపేటలోని ఇసుక డంప్‌యార్డు వద్దకు నిర్ణీత సమయంలోపు వచ్చి నాయబ్ తహసీల్దార్ వద్ద రూ.20వేల ధరావత్ రుసుము చెల్లించి వేలంలో పాల్గొనాలని సూచించారు.

పథకాలపై విస్తృత ప్రచారం చేపట్టాలి

మెట్‌పల్లి, ఫిబ్రవరి2: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ఇంటింటా ప్రచారం చేయాలని బీజేపీ పట్టణాధ్యక్షుడు బొడ్ల రమేశ్ పిలుపునిచ్చారు. గావో చలో.. బస్తీ చలో.. అభియాన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం వాసవీ గార్డెన్స్‌లో బీజేపీ బూత్ కమిటీ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఇక్కడ నియోజకవర్గ ఇన్‌చార్జి సుఖేందర్‌గౌడ్, నాయకులు రఘు, విజయ్, కలికోట శ్రీకాంత్, నవీన్ ఉన్నారు.

దహన సంస్కారాలకు సాయం

మెట్‌పల్లి, ఫిబ్రవరి 2: పట్టణంలోని శివాజీనగర్‌కు చెందిన శ్రీనివాస్ శుక్రవారం మృతి చెందగా, ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు దహన సంస్కారాలకు సాయం చేశారు. శ్రీనివాస్‌ది నిరుపేద కుటుంబం కావడంతో దహన సంస్కారాలకు అవసరమైన సామగ్రిని సమకూర్చేందుకు ట్రస్ట్ సభ్యులు ముందుకు వచ్చారు. ఇక్కడ ట్రస్ట్ అధ్యక్షుడు సుర్గి శ్రీనివాస్, మనోజ్, మణిదీప్, శివ తదితరులు ఉన్నారు.

మూడు గ్రామాల్లో ప్రత్యే పశు వైద్య శిబిరాలు

సారంగాపూర్, ఫిబ్రవరి 2: రేచపల్లి, అర్పల్లి, పోచంపేట గ్రామాల్లో జాతీయ సేవా పథకంలో భాగంగా పీవీ నర్సింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయం, పశువైద్య కళాశాల కోరుట్ల, పశువైద్య, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక పశు వైద్య శిబిరాలను నిర్వహించారు. అధ్యాపక బృందం, 20 మంది పశువైద్యులు పాల్గొని పశువులకు వివిధ రకాల చికిత్సలు నిర్వహించారు. రేచపల్లి గ్రామంలో శిబిరాన్ని ఎంపీడీవో రాజేందర్ ప్రారంభించారు. మందులు పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో జడ్పీటీసీ మేడిపెల్లి మనోహర్ రెడ్డి, వైస్ ఎంపీపీ సొల్లు సురేందర్, మండల పశువైద్యాధికారి రాజేందర్ రెడ్డి, కోరుట్ల పశువైద్య కళాశాల, పశువైద్య, పశుసంవర్ధక శాఖ అధికారులు, ఆయా గ్రామాల ప్రత్యేక అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.